
# సంతృప్తి

## దేశెట్టి కేశవరావ్




సుధాకర్ సారధి సీటు దగ్గర కొచ్చి "ఒరేయ్ ! రేపు మా యింటికి భోజనానికి వచ్చెయ్ !" అన్నాడు లోగొంతుకలో

"భోజనానికా !" ఆశ్చర్యంగా అన్నాడు సారధి. వెంటనే చిరునవ్వు నవ్వుతూ "రైటో ! అలాగే కానీ !" అన్నాడు

సుధాకర్ "రేపు మధ్యాహ్నం ! మర్చిపోకూ !" అని మిటజ్ని మరోసారి హెచ్చరించి, తన సీటు వేపు వెళ్ళడానికి వెనక్కి తిరిగి రెండడుగులు వేశాడు.

సారధి మెదళ్లో అప్పుడు బల్బు వెలిగింది. వెంటనే లేచి నుంచొని, "రేయ్, సుధా !" అని వాణ్ణి పిలిచి, రెండడుగులు తనూ అతడివేపు వేసి, "అన్నట్టూ, అడగడం మరిచానూ !" అన్నాడు.

"అబ్బ, కాస్త నెమ్మదిగా మాట్లాడరా బాబూ !" అని విసుక్కున్నాడు సుధాకర్.

"అయామ్ సారీ !" అని గొంతు తగ్గించి, సారధి అన్నాడు: "అన్నట్టూ అడగడం మరిచానూ ! నువ్వేమో 'భోజనానికొచ్చెయ్' అన్నావు 'రేపు మధ్యాహ్నం ! మర్చిపోకూ !' అని కూడా అన్నట్టు జ్ఞాపకం. నేనేమో 'రైరో ! అలాగే కానీ' అన్నాను. అంతవరకూ బాగానే వుంది. ఇంతకీ అకేషన్ ఏవిటి ? నీ నొక్కణ్ణేనా, లేక..."

సుధాకర్ చెప్పాడు : "పెద్ద అకేషన్ అంటూ ఏంలేదు రేపు మా నాన్న సంవత్సరీకం, ఎవరినో ఒకరిని భోజనానికి పిలవడం ఆనవాయితీ. మా నాన్న కాలంలో యిలాంటివి కూడా లార్జ్ స్కేల్లో చేసేవాడనుకో! అయితే ప్రభుత్వ యంత్రాంగం మన చేతుల్లోకి వచ్చాక, స్కేలు కుదించి ఒక్కరికి మాత్రం పరిమితం చేశాను అదీ సంగతన్న మాట ఆహ్వానితుడివి నువ్వొక్కడివే! మర్చిపోకుండా వచ్చేయ్ !"

సారధి సంతోషపడి పోయాడు. "రక్షించావ్!" ఇంకా ఏ నామకరణమో, బారసాలో అనుకుంటే చచ్చుండేవాణ్ణి. అసలే నెలలో మూడోవారం !...ఇంతకి, మరో సందేహం! యామ్మై ఎక్స్‌పెక్టెడ్ టు బింగ్ ఎని గిఫ్ట్? ఏదన్నా బహుమతి లాంటిది తీసుకు రావాలా ? తెలియక అడుగుతున్నాను, ఇదొక్క తప్పు కాయి !" అన్నాడు.

"ఎవరికిరా గిఫ్టు ? పెద్దల్లో కలిసిపోయినవాళ్ళు గిఫ్టు అడిగితే యిక మనం కడతేరినట్టే...అలాంటి వెధవ సందేహాలేం పెట్టుకోకు ! చేతులూపుకుంటూ వచ్చెయ్. సమర్పిత భోజనాదికాల్ని నిరోమ్మగమాటంగా

పిలవరకూ పట్టించెసి, యింటికి లెఫ్టు రైట్ కొశే సెయ్! అదీ కార్యక్రమం! తెలిసిందా ?'' అన్నాడు సుధాకర్.

''తెలిసింది, తెలిసింది'' అన్నాడు సారధి.

''మరి వస్తానూ!'' అన్నాడు సుధాకర్.

''రైట్ !! గుడ్ ! వెరీగుడ్ !''అన్నాడు సారధి.

అసలు సారధిని భోజనానికి పిలవడానికి ముందు పూర్వరంగంలో సుధాకర్ చాలా మధనపడ్డాడనే చెప్పాలి. భోజనానికి ఎవర్ని పిలవాలా అన్న విషయమై తీవ్రంగానే ఆలోచించాడు.

సుధాకర్ తల్లికి మాత్రం అదేం పెద్ద కష్టమైన నిర్ణయం అనిపించలా. ''ఏముందీ! మన వీధిలో వాళ్లనీ, పక్క వీధిలో నటేశంగారి యింటినీ, కోటలో వున్న చంద్రమ్మగారి కుటుంబాన్నీ, నీ ఆఫీసులో వాళ్లనీ పిల్చెయ్యి. వందమందన్నా వింగిలి పడకుండా సాంవత్సరీక మేమిటి? వాళ్లంతా తృప్తిగా తినివెళ్తేనే పెద్దలకి ఊర్ధ్వ లోకాలొస్తాయట!'' అని ఆయాచితంగా వో అద్భుతమైన సలహా యిచ్చింది.

పెద్దల ఊర్ధ్వలోకాల సంగతికేంగానీ, ఆ సలహా పాటిస్తే తన అప్పు మాత్రం ఊర్ధ్వలోకాలకి పోయేది ఖాయం అన్న నికార్సయిన సత్యం సుధాకర్‌కి తెలిసి వచ్చింది. అసలే రోజులు మండిపోతున్నాయి. తనదా అంతంత మాత్రం గుమాస్తా వుద్యోగం. రివైజుడు స్కేళ్లనీ, డి. ఏ. పెరుగుదల అనీ ఎంత ఆదాయం వచ్చినా, మరో రూపంలో అది తన దగ్గర్నించి ప్రవహించి పోతుంది తప్ప, రూక మిగులు చూశా మంటే ఉండటంలేదు. ''మీకు జీతం పెరిగిందటగా!'' అని వెధవ నవ్వు నవ్వుతాడు కొట్టువాడు. ''ఏంతా! కేజీకి అయిదు పైసలు మాత్రం ఎక్కువ వేశాను!'' అన్నట్టుంటుంది వాడి నవ్వు. ఇంటి వోనరు కూడా ''మీకు జీతం ఎంత పెరిగిందేమిటి'' అని అడుగుతాడు ఆప్యాయంగా, ''వచ్చేనెల అద్దె ఎంత పెంచుతావు?'' అన్న ధోరణిలో. ఇలాంటి పరిస్థితుల్లో అమ్మ సలహా పాటిస్తే అయినట్టే అనుకున్నాడు సుధాకర్.

అయితే అమ్మ చెప్పిన మాటల్లో అతడికి నచ్చిన మాట 'తృప్తి' అనేది. అవును, సంతృప్తిగా ఒక్కడు తిని లేచినా చాలుగదా!

''ఒక్కణ్ణి మాత్రమే పిలుస్తాను'' అనే నిర్ణయాని కొచ్చాడు సుధాకర్. వాడుకూడా తన ఆఫీసులో పనిచేసే వాడయితే మంచిది అనుకున్నాడు.

మరయితే ఎవణ్ణి పిలవడం?

విఠల్‌రావ్‌ని పిలిస్తేనో?

వాడికి ఆఫీసు కొచ్చిన పార్టీలు నాలుగు డబ్బులు జేబులో వేస్తే తప్ప సంతృప్తి కలగదు.

ధర్మారెడ్డిని పిలిస్తే ?

లాభంలేదు. వాడికి అన్నంలోకి తెల్ల గుర్రం వుండాలి నంచుకోడానికి.

మరి బాబు? వాడికి మామగారింట్లో



మనుగుడుపు అవుతున్నాయి. తద్దినం భోజనం వాడికి రుచిస్తుందా?

రమాపతి సంగతేమిటి? తోటకూర కాడలూ ఒక భోజనమేనా అనే సిద్ధాంతం వాడిది. కాబట్టి కుదరదు.

నారాయణ? వాడు మరీ విడ్డూరం మనిషి. గారెలు వడ్డిస్తే, "అబ్బో, గారెలు చేశారే!" అని ఆశ్చర్యపోతాడు, ఆవకాయంటే అపురూపమైన పదార్థమన్నట్లు మాట్లాడతాడు. కాబట్టి వాడూ లాభం లేదు.

సారధి! యస్స్! సారధి అన్ని విధాలా తగినవాడు, పాపం, చాలా అప్పుల్లో వున్నాడు వాడు. అప్పుల్లోంచి బయట పడ్డానికి యీ మధ్య సిగరెట్లు కూడా వదిలి బీడీల్లోకి దిగాడు. మంచి భోజన ప్రియుడు. కాని వాళ్ళావిడ మాత్రం వాడికి పచ్చడి మెతుకులే పెడ్తుండడం చాలాసార్లు చూశాడు. పైగా నెల్లాళ్ళయి వాళ్ళావిడ వూళ్ళోకూడా లేదు. అత్తగారికి అనారోగ్యంగా వుందని వాళ్ళవూరు వెళ్ళింది. వాడు హోటల్లో అన్నం తింటే ఖర్చెక్కువని, యింట్లోనే వండుకుంటున్నాడు. ప్రక్క వాటాలోవాళ్ళు ఏమన్నా ఆధరువులు యిస్తే అన్నంతో తింటాడు. లేకుంటే ఉల్లిపాయ నంజుకుని మజ్జిగ అన్నం కానిచ్చేస్తాడు. అటువంటి వాణ్ణి పిలిస్తే వాడికీ, తనకీ సంతృప్తి. తద్వారా పితృ దేవతలకి కూడా సంతృప్తి అనుకున్నాడు కూడా.

* * *

# సంతృప్తి

తాంబూలం వేసుకుంటూ "నీకు తెలుసో తెలియదోగాని, వారే! అప్పడాలు కని పెట్టిన వాడు అపూర్వ మేధా శాలి!" అన్నాడు సారధి.

సుధాకర్ నవ్వాడు.

"మరో విషయం ఏమిటంటే పాక శాస్త్రమూ. పాకకళా అనే ప్రశ్న వుంది! నా మటుకు నాకు పాకకళే ననిపిస్తుంది. అందులో యీ రోజు- నువ్వు ముఖస్తుతి అనుకోనంటే చెప్తాను- యీ రోజు అక్కయ్యగారు తన కళా నైపుణ్యమంతా వంట చెయ్యడంలో చూపించారు ! అహా ! గారెలా అవి, దూది పింజలయితేనూ! ఎవడు వాటిని బొబ్బట్లు అనగలవాడు? ఎవరో క[illegible]ట్టు అవి రాశీకృత మధుర సోను ఖండాలయితేను!" అన్నాడు సారధి.

"చాలింకరా! నీ స్తోత్ర, పాఠమంతా తలుపు వెనకనించి మీ అక్కయ్య వింటూనే వున్నది!" అన్నాడు సుధాకర్.

"ఛీ! లేనిపోనిఅబద్ధాలాడకండి! నేనెక్కడ వింటున్నాను ?" అంది సరళ-సుధాకర్ భార్య-యింట్లోకివెళ్తూ.

"చూశావా ?" అన్నాడు సుధాకర్. ఇవాళ సారధికి యిన్నిమాట లెందుకోస్తున్నాయో అతడికి తెలుసు. అతని ఆలోచనల్ని పసిగట్టినట్టు సారధి అన్నాడు. "నావంటివాడే ఒక రాజకీయ నాయకుడున్నాడట. ఆయన్ని ఒకసభలో పరిచయం చేస్తూ ఒకడన్నాడట ! ఈయన నుంచివక్త. ఈయనకి చక్కని భోజనంలోపలికి వెళ్తే మంచి వుపన్యాసం బయటకి వస్తుందీ అని. దానికి ఆ నాయకుడు జవాబిస్తూ నన్ను పరిచయం చేసినాయనకూడా గొప్పవ్యక్తే. అయితే ఆయన వుపన్యాసం యిస్తే మనకి భోజనం బయటికి వస్తుందీ అన్నాట్ట."

సుధాకర్ నవ్వాడు. కడుపు నిండగానే కబుర్లు వస్తున్నాయి సారధికి సాధారణంగా అంత ఎక్కువగా మాట్లాడని సారధి, యివాళ యిలా వాగుతున్నాడంటే దానికి కారణంఏమిటో స్పష్టంగాతెలుస్తోనేవుంది!

"ఒకటేలోపంరా !" అన్నాడు తాంబూలం వేసుకోవడం పూర్తి చేసి సారధి.

"ఏమిటి ?"

"ఈ సమయంలో ఫిల్టర్ సిగరెట్లు వుంటే ఎంతయినా నిండుతనం వస్తుంది" అన్నాడు.

"అయాం సారీ! నువ్వుసిగరెట్లు కాలుస్తావని మరిచేపొయ్యాను. క్షణంలో తెప్పిస్తాను" అని, కుర్రాణ్ణి పిలిచి డబ్బులిచ్చి, రెండిళ్ల అవతల వున్న కిళ్ళీకొట్టుకి సిగరెట్లకి పంపించాడు సుధాకర్.


"అమ్మా ! ధర్మం తల్లీ "అని వీధిలో ఎవరో దీనంగా కేకవేస్తున్నారు.

సుధాకర్ వీధిలోకి వెళ్ళి చూశాడు. ఎవరో బిచ్చగాడు. ఒకకాలులేదు వొళ్ళంతా నల్లగా నిగనిగలాడుతున్నది. ఒకచేతి కింద కర్రనుంచుకుని, దానిపై ఆని, నిస్సహాయంగా నిలబడ్డాడు. వాణ్ణి పొమ్మన లేక పోయాడు సుధాకర్.

"అలాకూర్చోవోయ్! అన్నం పెడ్తాను తింటావా ?" అనడిగాడు.

## గమనిక

మా పాఠకులు, రచయితలు తమ తమ రచనలు, ఉత్తరాలు పంపేటప్పుడు తపాలా రేట్లు జూన్ 1 నుంచి మారినవి అన్న విషయం గమనించాలి. ఉదాహరణకి "బుక్ పోస్టు" రేటు యిప్పుడు యిరవై ఐదు పైసలు. ఈ విషయం గమనించ కోరుతున్నాము. —సం.



తింటాను'' అన్నాడువాడు.

సుధాకర్‌కి నవ్వొచ్చింది. బిచ్చగాడికి యిల్లేమిటి! వాడెక్కడుంటే అదే వాడి యిల్లు. వాడి ఉద్దేశం కూడా అదేనేమో!

సుధాకర్ యింటోకివెళ్ళి భార్యతోచెప్పి, అన్నిరకాల వంటకాలు విస్తట్లోవేయించి, వాడికితీసుకెళ్ళి వేశాడు. వాడు జోలెలో ఆ విస్తట్ని వేసుకుని గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు

గదిలోకొచ్చాడు సుధాకర్. గోల్డ్‌ఫ్లేకు సిగరెట్టు పొగ నీలితెరలుగా పైకివస్తోంది.

"ఏమిట్రా, ఏవిటీ కబుర్లు?" అన్నాడు సుధాకర్.

"ఛ! అనవసరంగాడిస్టర్బ్ చెయ్యకు!" అన్నాడు సారధి.

"పోనీ, పడుకుంటావేమో, కాసేపు అలా పడుకోరాదూ!" అన్నాడు సుధాకర్.

"ఇలాంటి టైములో ఒక అద్భుతమైన డిటెక్టివు నవల చదివిపారెయ్యాలి! నేను యింటికెళ్తాను" అనిలేచాడు సారధి.

"సరే" నన్నాడు సుధాకర్.

అన్నంతిన్నట్టు లేదు. నువ్వు లోపలికెళ్ళు నేనువస్తాను" అన్నాడు సారధి జోళ్ళు తొడుక్కుంటూ. "చాలాథాంక్సురా!... సుమారు ఒక సంవత్సరం అయిందేమో!... మళ్ళీ యివాళ సుష్టుగా తిన్నాను" అన్నాడు.

"ఛ, స్టుపిడ్‌లా మాట్లాడకు."

సారధి "నిజంచెప్తున్నానురా!... నీకు థాంక్సు! అక్కయ్యగారికి మరీమరీథాంక్సు" అని వెళ్ళిపోయాడు.

* * *

సరళా వాళ్ళ భోజనాలకి విస్తళ్ళు చాల్లేదంటే, కొనడానికని చొక్కా వేసుకుని బజారుకి వచ్చాడు సుధాకర్.

కొనడం ముగించి తిరిగి వస్తోంటే, ఒక సందు మొదట్లో చిన్న రగడ జరుగుతోంది.

"యీ అన్నం అంతా రూపాయపుద్దిరా!" అంటున్నాడొకడు.

"మరి యీ తీపు? యీ గారెలు?" వివడో అడుగుతున్నాడు.

"అది రెండున్నరపుద్దిరా యదవ సుధాకర్ గమనించి చూశాడు. ఆ గుంపు మధ్యలో కూర్చుని వున్నాడు కుంటివాడు. చుట్టూమూగి రకరకాల బిచ్చగాళ్ళు వాడు అమ్మకానికి పెట్టిన వంటకాల్ని ఆశగా చూస్తున్నారు.

"ఎనభై పైసలు చేసుకోరా మావా! ఆకలి మాడిపోతోంది! యియాళ దొరికింది ఒక్క డొక్కలోకి కూడా చాల్లేదు!" అంటున్నాడొకడు.

"రూపాయక్కడపెట్టి తిన్కెళ్ళు!" గద్దిస్తున్నాడు కుంటివాడు.

సుధాకర్ యిక అక్కడ వుండలేక పోయాడు. వేగంగా నడుస్తూ ముందుకెళ్తే దూరంగా కిళ్ళీకొట్టో సారధి కన్పించాడు. వాడు వెనక్కి తిరిగి సుధాకర్‌ని చూసి, "ఇవాళ స్పెషల్! మరొక్క గోల్డ్‌ఫ్లేక్ కాల్చాలి! వస్తాను. థాంక్స్ విలాట్" అని అక్కణ్ణించే అరిచి, చెయ్యి వూపి వెళ్ళిపోయాడు

చిరునవ్వుతో యింటికేసి నడిచాడు సుధాకర్.

